వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 180 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-


## కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారి వ్యాఖ్యలపై
## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అనుసంధానంతో జరిగిన నిరసన





ప్రజాస్వేచ్ఛ

టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గారి నాయకత్వంలో, లీగల్ సెల్ సభ్యులు మరియు న్యాయవాదులు 19 డిసెంబర్ 2024న తెలంగాణ హైకోర్టు, గేట్ నం: 4 వద్ద కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి గురించి చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు. ఈ నిరసన డాక్టర్ అంబేద్కర్ గారి గౌరవాన్ని కాపాడేందుకు మరియు సమర్థంగా వారి పరంపరను కొనసాగించేందుకు పిలుపునిచ్చింది.

**ముఖ్యమైన పాల్గొనేవారు**

మోమిన్ రోషన్ జమీర్ సాహెబ్, ఈ. దేవ గారు, కమలాకర్ గారు, ప్రభాకర్ గారు, రాపర్తి వెంకటేష్ గౌడ్ గారు, వేను గోపాల్ గౌడ్ గారు, మహేందర్ ప్రజాపతి గారు, బి. బిక్షపతి గౌడ్ గారు, కిషన్ రాజ్ చౌహాన్ గారు, జి. రాజేందర్ గారు, రాజ్‌కుమార్ గారు, ఐజాజ్ సాహెబ్, ఇనాయతుల్లా సాహెబ్, హఫీజ్ రానా సాహెబ్, సత్యనారాయణ గారు, దశస్రీ శ్రీనివాస్ గారు, సాయికిరణ్ గారు, రామ్ బాలాజీ గారు, ఉమేష్ గారు, నిష్చిత గారు, శ్రీనివాస్ గారు, సత్యనారాయణ రెడ్డి గారు, ప్రమీల గారు, షారదా కటకం గారు, పద్మావతి గారు, సుధా రాణి గారు, మంజుల గారు, షీబా రాణి గారు మరియు ఇతర న్యాయవాదులు లీగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.

**–రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పట్ల అమర్యాదగా మాట్లాడిన అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా**

అంబేద్కర్ గారి విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేసిన ఇండియాకుటమి ఎంపీలు అమిత్ షా గారు క్షమాపణ చెప్పాలని, రాజీనామా చేయాలని డిమాండ్ రాజ్యసభలో అమిత్ షా గారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పట్ల చేసిన వ్యాఖ్యలను చూస్తుంటే వారికి రాజ్యాంగం పట్ల నమ్మకం గాని,గౌరవం గాని లేదని అర్థమవుతుంది. మొన్నటి రోజు రాజ్యసభలో మాట్లాడిన మాటలను నేను మాట్లాడలేదు ఎవరో ఎడిట్ చేశారని చెప్పటం హాస్యాస్పదం చేసిన తప్పును కప్పి పుచ్చుకొని దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు బిజెపి నాయకులు అంబేద్కర్ గారి పట్ల అమర్యాదగా మాట్లాడి బిజెపి నాయకుల మనసులో ఏముందో వెలిబుచ్చారు బీజేపీ నేతలకు త్రివర్ణ పతాకం పట్ల కూడా భక్తి లేదు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



టిపిసిసి లీగల్ సేల్ కన్వీనర్ తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి తెలంగాణ హైకోర్టు న్యాయవాది ఒక ప్రకటనలో తెలిపారు

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 180 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-



## మార్చి 21 నుంచి పది పరీక్షలు

- ఏప్రిల్ 4 వరకు నిర్వహణ
- గ్రేడింగ్ విధానం రద్దు
- విద్యార్థులకు మార్కులతోనే మెమోలు
- టైంటేబుల్ విడుదల

**హైదరాబాద్**
రాష్ట్రంలో పదోతరగతి వార్షిక పరీక్షలు వచ్చే ఏడాది మార్చి 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం

-మిగతా 3 లో

# ఓఆర్ఆర్ టెండర్లపై సిట్

### అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటన

- అవినీతి అక్రమాలను వెలికి తీస్తాం
- బీఆర్ఎస్ అప్పనంగా టెండర్‌దారులకు అప్పగించిందంటూ వ్యాఖ్య
- హరీశ్‌రావు కోరిక మేరకు ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడి



**హైదరాబాద్**
ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆంటడర్లపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ప్రకటించారు. బీఆర్ఎస్ సభ్యుడు తన్నీరు హరీశ్‌రావు కోరిక మేరకు, సభ్యులందరి ఆమోదంతో ఈ విచారణకు ఆదేశిస్తున్నట్టు ఆయన తెలిపారు. మంత్రివర్గంలో చర్చించి, విధి విధానాలను రూపొందిస్తా మని చెప్పారు. గురువారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ ఓఆర్ఆర్‌పై హరీశ్‌రావు

-మిగతా 3 లో




## హెూంమంత్రి వ్యాఖ్యలపై మీ వైఖరేమిటి?

### నితీష్, చంద్రబాబును ప్రశ్నిస్తూ కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై మీ వైఖరేమిటో చెప్పాలని బిజెపి మిత్రపక్షాలైన తెలుగుదేశం, జెడియు పార్టీలను ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సూటిగా ప్రశ్నించారు.

-మిగతా 3 లో



## అమిత్ వ్యాఖ్యలపై రగడ

- దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనలు
- ఎన్డీఏలోనూ అసంతృప్తి
- ఇంతకీ నితీశ్, చంద్రబాబు దారెటు..!

**న్యూఢిల్లీ**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురించి కేంద్రహెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అటు ఎన్డీఏలోనూ..ఇటు జనంలోనూ కలకలంరేపు తున్నాయి. మతవిభజన రాజకీయాలతో హిందూత్వ ఎజెండా అమలు చేస్తున్న బీజేపీకి అమిత్‌షా

-మిగతా 3 లో



## సంక్రాంతి తర్వాత కొత్త రేషన్‌కార్డులు

- ఒకట్రెండు నెలల తర్వాత సన్నబియ్యం ఇస్తాం నగదు బదిలీ ప్రక్రియను మేం అమలు చేయం
- రేషన్‌డీలర్ల సమస్యల పరిష్కారం, ఇన్సూరెన్ సౌకర్యంపై పరిశీలిస్తున్నాం : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్**
రాష్టంలో అర్హులందరికీ సంక్రాంతి తర్వాత కొత్త రేషన్‌కార్డులను ఇవ్వబోతున్నట్టు శాసనసభ సాక్షిగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఒకట్రెండు నెలల తర్వాత రేషన్ కార్డులపై సన్నబియ్యాన్ని ఇస్తామని చెప్పారు. లబ్దిదారులకు నగదు

-మిగతా 3 లో

## అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

- జీహెచ్ఎంసీ కమిషనర్‌కు హైకోర్టు ప్రశ్న

**హైదరాబాద్**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు నాన్చుడి వైఖరిని ఎందుకు అనుసరిస్తున్నారని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు చేస్తే అధికారులు పట్టించుకోవడం

-మిగతా 3 లో





### రాత్రి 11 గంటల వరకు
## కొనసాగిన అసెంబ్లీ

- మున్సిపాల్టీ సవరణ బిల్లు, పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం
- సభ శుక్రవారానికి వాయిదా
- నేడు భూ భారతిపై చర్చ

**హైదరాబాద్**
విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణల నడుమ రాష్ట్ర శాసనసభ గురువారం రాత్రి 11 గంటల వరకూ కొనసాగింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రతిపాదించిన మున్సిపాల్టీ సవరణ బిల్లు,

-మిగతా 3 లో

# కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై నాలుగు కేసులు
- ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ నమోదు
- ఐఏఎస్ అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ సీఈఓ బీఎల్ఎన్ రెడ్డిల పైనా
- ఏసీబీ కోర్టుకు ఎఫ్ఐఆర్ సమర్పించిన దర్యాప్తు అధికారులు

**హైదరాబాద్**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై ఏసీబీ అధికారులు ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి నాలుగు కేసులను నమోదు చేశారు. కేటీఆర్‌తో పాటు అప్పటి హెచ్ఎండీఏ కమిషనర్, సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రస్తుత ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిల పైనా కేసులు నమోదయ్యాయి.

-మిగతా 3 లో



# రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ సార్వభౌమత్వం కోల్పోయింది



హైదరాబాద్

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపా దేశమైన జర్మనీ సార్వభౌమత్వాన్ని కోల్పోయిందని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఎద్దేవా చేశారు. వార్షిక మీడియా సమావేశంలో మాట్లాడుతూ రష్యా యుద్ధంలో సాధించిన విజయాలను దాని ఆర్థిక వ్యవస్థే నిర్ణయిస్తుందని అభిప్రాయపడ్డారు. రష్యా జీడీపీ వృద్ధి రేటు ఈ ఏడాది 4శాతంగా అంచనా వేయడంతో.. ఇన్నాళ్లూ దేశాన్ని ఆర్థికంగా అణచి వేయాలని విదేశీ శక్తులు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయని ఆయన వెల్లడించారు. దేశంలో ఎన్నడూ లేని స్థాయిలో నిరుద్యోగం తగ్గుముఖం పట్టి కేవలం 2.3శాతానికి చేరిందని చెప్పారు. చాలా పరిశ్రమలు బలమైన వృద్ధిని నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. ఐరోపాలో కొనుగోలు శక్తిలో రష్యా ప్రథమ స్థానంలో ఉందని పలు అంతర్జాతీయంగా పలు ప్రముఖ ఆర్థిక సంస్థలు వెల్లడించాయన్నారు. ఐరోపా దేశాల ఆర్థిక వ్యవస్థలు నిద్రాణ దశలో ఉన్నాయని సంతృప్తి పడకూడదని.. మిగిలిన దేశాలు ముందడుగు వేస్తున్నాయన్నారు. దేశభక్తి అనేది గుండెల్లో ఉండాలని పుతిన్ పేర్కొన్నారు. రెండోవ ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ సార్వభౌమాధికారాన్ని కోల్పోయిందని వ్యాఖ్యానించారు. రష్యా సైనికులు రోజుకు ఒక చదరపు కిలోమీటరు చొప్పున ఉక్రెయిన్ భూభాగాన్ని విముక్తి చేస్తున్నారని వెల్లడించారు. కర్స్క్ ప్రాంతంలో కీవ్ దళాలను తరిమి కొడుతున్నారని వ్యాఖ్యానించారు

# సభను తప్పుదోవ పట్టించలేదు

**– డీపీఆర్ ఉందని ప్రపంచబ్యాంకుకు చెప్పలేదు :మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



హైదరాబాద్

మూసీ పునరుజ్జీవన పథకానికి సంబంధించి ప్రపంచ బ్యాంకుకు డీపీఆర్ ఉందని చెప్పినట్టు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కొట్టిపారేశారు. గురువారం శాసనమండలిలో బీఆర్ఎస్ ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌పై ఆయన వివరణ ఇచ్చారు. తాము సమర్పించిన ప్రిలిమినరీ ప్రాజెక్టు రిపోర్ట్ (పీపీఆర్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ ఎఫైర్స్ వద్దనే ఉందనీ, ఇంకా ప్రపంచ బ్యాంకు వద్దకు పోలేదని స్పష్టం చేశారు. కన్సల్టెన్సీ ఇచ్చే దాని ఆధారంగా డీపీఆర్ ఉంటుందన్నారు. డీపీఆర్ వచ్చాక సభ ముందు ఉంచుతామని తెలిపారు. దీనిపై బీఆర్ఎస్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పీపీఆర్ లో డీపీఆర్ ఉందా అని అడిగినా కాలమ్‌లో అవును అని పేర్కొన్నారని ఆరోపించారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ అది డిటెయిల్డ్ ఇంజినీరింగ్ డిజైన్ ఉందా అన్న దానికి అవును అని పేర్కొన్నట్టు వివరించారు. సభను తప్పుదోవ పట్టించే ఉద్దేశం లేదని తెలిపారు. సభ్యులు భానుప్రసాద్ మాట్లాడుతూ పదేండ్లలో ఒక మంత్రి ప్రివిలేజ్ మోషన్ ఎదుర్కొనడం మొదటిసారని తెలిపారు. కవిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఒకలా, ప్రపంచ బ్యాంకు మరోలా, సభకు ఇంకో ఇలా తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

# మంత్రులే ప్రశ్నలు అడగడమేంటి?

**-సభలో కొత్త సంస్కృతిని తీసుకురావొద్దు : బీఆర్ఎస్ సభ్యులు టి.హరీశ్‌రావు**



–హైదరాబాద్

సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఓ మంత్రి మరో మంత్రిని ప్రశ్నలు అడగడమేంటి? అని బీఆర్ఎస్ సభ్యులు టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. క్యాబినెట్ నిర్ణయమంటేనే సమిష్టి నిర్ణయమనీ, దానికి భిన్నంగా ఇక్కడ ప్రశ్నలు అడగడమేంటి? అని నిలదీశారు. గురువారం శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టుల నిర్మాణ సమస్యల గురించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని పలు ప్రశ్నలు అడగటాన్ని హరీశ్‌రావు తప్పుబట్టారు. మంత్రులే ప్రశ్నలు అడిగితే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందనీ, సభలో కొత్త సంస్కృతిని తీసుకురావొద్దని స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కోరారు. ఇలా మరోమారు మైకులు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీనే ఎక్కువ కాలం పాలించిందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారనీ, వారి హయాంలోనే మూసీ మురికి కూపంగా మారిందని విమర్శించారు. అప్పుడు వారు సరిగ్గా చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు. మూసీ వల్ల నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారంటే దానికి ప్రధాన ముద్దాయి కాంగ్రెస్ పార్టీయే అని స్పష్టం చేశారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు నియోజకవర్గాలకు సాగు, తాగు నీటిని అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని చెప్పారు.

# రూపాయి చారిత్రాత్మక పతనం

**– డాలర్ ఏ 85 మోడీ హామీలు బొక్కబోర్లా**
**– ఆర్థిక వ్యవస్థకు సవాళ్లే..**
**– 2014లో 60లోపే..**




న్యూఢిల్లీ : తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువను పడిపోనివ్వబోమని.. అమాంతం పెంచుతామని..రూపాయి కరెన్సీల కోసం విదేశాలు లైన్ కట్టాలని నరేంద్ర మోడీ 2013లో చేసిన ప్రచార ఆర్భాటాలు బొక్కబోర్లా పడ్డాయని మరోసారి నిరూపణ అయ్యింది. రూపాయి చరిత్రలోనే అత్యంత కనిష్ట స్థాయికి పడిపోవడమే ఇందుకు నిదర్శనం. గురువారం డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు పతనమై 85.08కి దిగజారింది. రూపాయి విలువ 85 ఎగువకు పడిపోవడం భారత చరిత్రలోనే తొలిసారి. ఇంటర్ ఫారిన్ ఎక్స్చేంజీలో ఉదయం 85 వద్ద ప్రారంభమైంది. ఇంతక్రితం సెషన్‌లోనూ 3 పైసలు కోల్పోయి 84.94 వద్ద ముగిసింది. ప్రస్తుత ఏడాది నవంబర్‌లో అయితే రూపాయి విలువ అత్యంత పేలవంగా నమోదయ్యింది. ఈ ఒక్క నెలలోనే 0.5 శాతం విలువ కోల్పోయింది. అక్టోబర్ ముగింపు నాటికి రూపాయి విలువ 82.71గా ఉంది. గత కొన్ని రోజులుగా రూపాయి విలువ ఏ మాత్రం పుంజుకోకపోవడంతో ఆర్బీఐ వద్ద ఉన్న విదేశీ మారకం నిల్వలు భారీగా కరిగిపోతున్నాయి. నరేంద్ర మోడీ ప్రధాని కాకముందు 2014లో డాలర్‌తో రూపాయి విలువ 60లోపే ఉంది. అప్పటి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రూపాయి బలోపేతానికి మోడీ చేసిన ప్రగల్భాలకు ప్రస్తుత వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. రూపాయి నష్టాన్ని అరికట్టలేకపోతున్నారని స్పష్టమవుతోంది.

మరింత పడొచ్చు..

ఇటీవల అమెరికా ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత డాలర్ విలువ మరింత పెరగడం, భారత మార్కెట్ల నుంచి భారీగా విదేశీ పోర్ట్‌ఫోలియో నిధులు తరలిపోవడంతో గడిచిన ఎనిమిది నెలల్లో ఎప్పుడూ లేని స్థాయిలో రూపాయి విలువ పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పావు శాతం తగ్గించడంతో డాలర్‌కు మరింత విలువ పెరిగింది. దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనమూ రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోంది. దిగుమతులు పెరగడం, ఎగుమతులు తగ్గడంతో రికార్డు స్థాయిలో వాణిజ్య లోటు, మందగించిన భారత జిడిపి తదితర ప్రతికూలాంశాలు అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ పడిపోవడానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. రూపాయి మారకం తీరు ఇంకా ఒత్తిడిలోనే ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నిరంతర భౌగోళిక అనిశ్చితులు, దేశీయ సవాళ్లతో రూపాయి మరింత బలహీనతను చూడవచ్చని భావిస్తున్నారు. అదే జరిగితే భారత దిగుమతులు మరింత భారం కానున్నాయి. దిగుమతి ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. ప్రభుత్వ రుణ, వడ్డీ చెల్లింపులు మరింత భారం అవుతాయి. ఈ పరిణామాలు దేశ ఆర్థిక వ్యవస్థకు పెను సవాళ్లను సృష్టించనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కుల్గాంలో ఎన్‌కౌంటర్

**– వెటరన్ కమాండర్‌తో సహా**
**– ఐదుగురు ఉగ్రవాదులు మృతి**
**– ఇద్దరు భద్రతా సిబ్బందికి గాయాలు**



శ్రీనగర్

జమ్మూకాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో కమాండర్ ఫరూక్ అహ్మద్ భట్‌తో సహా ఐదుగురు హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులు మృతి చెందారు. మరో ఇద్దరు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. జిల్లాలోని ఖాదర్ ప్రాంతంలో తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే ఖచ్చితమైన సమాచారంతో అక్కడకు చేరుకున్న భద్రతా సిబ్బంది ముందుగా వారిని లొంగిపొమ్మని కోరారని, అయినా వారు కాల్పులు ప్రారంభించడంతో ఈ ఎన్‌కౌంటర్ ఘటన జరిగిందని చెప్పారు. ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డ సైనికులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారి పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. కాగా, భట్ మృతిని భారీ విజయంగా భద్రతా సిబ్బంది పేర్కొంటున్నారు. దక్షిణ కాశ్మీర్‌లో ప్రముఖ హిజ్బుల్ ముజాహిదీన్ కమాండర్‌గా ఫరూక్ అహ్మద్ భట్ అలియాస్ నాలీకి పేరు ఉంది. ఈ ప్రాంతంలో ఉగ్రవాదాన్ని పునరుద్ధరించడంలో భట్ కీలక పాత్ర పోషించాడని చెబుతున్నారు. 2015 నుంచి ఫరూక్ చురుగ్గా ఉంటున్నాడని, యువకులను ఉగ్రవాదం వైపు మళ్లించడంతో కీలక పాత్ర పోషిస్తున్నాడని ఆర్మీ 2 సెక్టార్ రాష్ట్రీయ రైఫిల్స్ కమాండర్ బ్రిగేడియర్ అనిరుధ్ చౌహాన్ తెలిపారు. భట్‌పై 37 ఎఫ్ఐఆర్‌లు నమోదై ఉన్నాయని తెలిపారు. గురువారం ఎన్‌కౌంటర్‌లో భట్‌తో పాటు ఉగ్రవాదులు ఇర్ఫాన్ లోన్, ఆదిల్ హుస్సేన్, ముస్తాక్ ఇటూ, యూసిర్ జావేద్ మరణించినట్లు తెలిపారు. వీరంతా కుల్గాం జిల్లాకు చెందినవారే. అలాగే ఎన్‌కౌంటర్ స్థలం నుంచి ఐదు ఏకె-47 రైఫిళ్లు, రెండు గ్రెనేడ్లు, 20 మ్యాగజైన్లు, మందుగుండు సామాగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# ఫారెస్టు, రెవెన్యూ సరిహద్దుల సమస్యలను పరిష్కరిస్తాం

**- 30 నుంచి 35 నియోజకవర్గాల్లో సమస్య : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



–హైదరాబాద్

రాష్ట్రంలో భూముల సరిహద్దుల సమస్యను పరిష్కరించేందుకు సరిపడ సర్వేయర్లు లేరనీ, మండలానికి అవసరాన్ని బట్టి ఒకరిద్దరు సర్వేయర్లను నియమిస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. శాసనసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. రెవెన్యూ, ఫారెస్టు శాఖల మధ్య సరిహద్దుల సమస్య, పోడు భూముల సమస్య 30 నుంచి 35 నియోజకవర్గాల్లో ఉందని మంత్రి చెప్పారు. పోడుభూముల సమస్యను పరిష్కరించేం దుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అయితే, సభ్యులు లెటర్‌హెడ్‌మీద రాసి ఇస్తే వాటిని పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. రాష్ట్రంలో 892 సర్వేయర్లకు గానూ కేవలం 242 మాత్రమే ఉన్నారని చెప్పారు. వీలైనంత త్వరలో సర్వేయర్లను నియమిస్తామన్నారు. ధరణి సమస్యల విషయంలో సభ్యులు చెప్పినవన్నీ నగ సత్యాలేనన్నారు. ధరణిని ప్రక్షాళన చేసేందుకే భూ భారతిని తీసుకొస్తున్నామని చెప్పారు. రెవెన్యూ వ్యవస్థను సరిదిద్దుతామన్నారు. ఓఆర్‌సీలను పరిష్కరిస్తామనీ, బోగస్ వాటిని నిర్మోహమాటంగా తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ భూముల రక్షణకు కృషిచేస్తామని హామీనిచ్చారు.

మాయల ఫకీర్ ఆడించినట్టు ధరణి ఆడింది

**హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలి : పాయల్ శంకర్**

మాయల ఫకీర్ ఆడించినట్టు ధరణి ఆడిందని కేసీఆర్‌నుద్దేశించి బీజేపీ సభ్యులు పాయల్ శంకర్ వ్యాఖ్యానించారు. రైతులు తమ సొంత భూమిని కూడా అమ్ముకోలేని పరిస్థితిని గత ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. నిషేధిత జాబితాలో చాలామంది రైతుల భూములను పెట్టిందన్నారు. ఓ ఎమ్మార్వో వందల కోట్ల ఆస్తులు సంపాదించుకుని పట్టుబడ్డారని గుర్తుచేశారు. అనేక లిటికేషన్లు పెట్టి కోట్లాది రూపాయల భూములను లక్షల రూపాయలకే అమ్ముకునేలా చేసిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏరాష్ట్రంలో లేని విధంగా మన హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములున్నాయనీ, వాటిని ప్రస్తుత సర్కారు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దావాలు వేయడానికి వీలు లేదనే నిబంధన ఎత్తేయాలని విన్నవించారు. అసైన్డ్ భూములను వారసులకు ఇచ్చేలా అవకాశం కల్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1970 కంటే ముందు నుంచి సాగుచేసుకుంటున్న నాన్‌ట్రైబల్స్‌కు పట్టాలివ్వాలని సూచించారు. బీఆర్ఎస్ సభ్యులు గంగుల కమలాకర్ కోరారు.

**పోడురైతుల శాపనార్థాలతోనే గత ప్రభుత్వం కూలింది : పాల్వాయి హరీశ్‌బాబు**

పోడురైతుల శాపనార్థాలతోనే గత ప్రభుత్వం కూలిందని బీఆర్ఎస్ సభ్యులు పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. పోడు సాగుదారులపై అక్రమంగా పెట్టిన కేసులను ఈ ప్రభుత్వమైనా ఎత్తేయాలని డిమాండ్ చేశారు. తన నియోజకవర్గంలో కొండపల్లిలో 20 ఏండ్ల కింద 2000 ఎకరాలకు సంబంధించి పేదలకు అసైన్డ్ పట్టాలిచ్చారనీ, అవి ప్రభుత్వ భూములని గత ప్రభుత్వం రైతులను వేధించిందని విమర్శించారు. అక్కడ చెట్లు కూడా నాటించారని తెలిపారు.












శాంతి సంపూర్ణ సువార్త సంఘం ఆర్ కె నగర్ లో క్రిస్మస్ వేడుకలు 21 12 2024 ,10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కార్యక్రమంలు ఉంటాయి అందులో భాగంగా క్రిస్మస్ వేడుక సందర్భంగా అన్నదాన కార్యక్రమం భోజనాలు ఉంటాయి మరియు చీరలు పంచుట ఉంటుంది కేక్ కట్ చేయడం ఉంటుంది మరియు ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారు మరియు కాంగ్రెస్ నాయకులు , ఆర్కే నగర్ పెద్దలు , ఇతర సంఘ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయగలరని కోరుతున్నాను ఇట్లు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## సంపాదకీయం

# బాకు' సదస్సు విఫలం

వాతావరణ మార్పుల మీద ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యాన ఏర్పడిన కార్యాచరణ సదస్సు కాప్–29 సమావేశం అజర్‌బైజాన్ లోని బాకులో జరిగింది. అమెరికా నాయకత్వాన అంతర్జాతీయ పెట్టుబడిదారీ విధానం మరోసారి ఈ సమావేశం మీద తన అధిపత్యాన్ని ప్రదర్శించింది. గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాల్ని, ముఖ్యంగా కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను నియంత్రించడం ద్వారా వాతావరణ మార్పులను అరికట్టాలనేది ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం. కర్బన ఉద్గారాలు ఇప్పటికే మానవాళికి, పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమించాయి. తక్షణ కార్యాచరణ ద్వారా ఈ ప్రమాదకర స్థాయిని నిలవరించ లేకపోతే భవిష్యత్తులో వాతావరణ మార్పులకు సంబంధించి సరిదిద్దుకోలేని విషమ పరిస్థితులు ఎదురవుతాయి. భూతాపాల్ని ఇప్పుడున్న స్థాయి కంటే రెండు డిగ్రీల సెంటీగ్రేడ్లు (కనీసంగా 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్లు) తగ్గేలా ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకోవాలని గతంలోనే నిర్ణయం చేశాయి. దుబాయ్ లో జరిగిన కాప్–28 సదస్సు గత మూడేళ్లుగా పర్యావరణంలో వచ్చిన మార్పులపై రూపొందించిన నివేదికను ఆమోదించింది. ప్రస్తుత ఉద్గారాల స్థాయి, వాతావరణ మార్పులు – % వాటి ప్రభావాలు, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి అభివృద్ధి చెందిన దేశాలు వర్ధమాన దేశాలకు అందించాల్సిన సాంకేతిక ఆర్థిక సాయాల గురించి, అంతిమంగా కర్బన ఉద్గారాలను సున్నా స్థాయికి తీసుకురావడానికి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను ఆ సదస్సు రూపొందించింది. బాకులో నిర్వహించిన కాప్–29 సదస్సు, వచ్చే ఏడాది బెలెమ్ (బ్రెజిల్)లో జరగనున్న కాప్–30 సదస్సు ప్రధానంగా వాతావరణ మార్పులను అరికట్టడానికి తగిన నిధులు సమకూర్చడం, కర్బన ఉద్గారాలను ఏ మేరకు తగ్గించాలనే లక్ష్యాలను తాజా పరుచుకోవాలి. అయితే అభివృద్ధి చెందిన ధనిక దేశాలు ఆశించిన రీతిలో ఈ లక్ష్యాలను తగ్గించుకోలేదు.

కాప్–29 సదస్సు వాతవారణ మార్పులను అరికట్టేందుకు అవసరమైన సమిష్టి నిర్ధారిత నిధుల లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాల్సి ఉన్నది. ఈ లక్ష్యం రీత్యా చూస్తే కాప్–29 సదస్సు ఘోరంగా విఫలమైందని చెప్పుకోవాలి. అభివృద్ధి చెందిన దేశాలు అంతర్జాతీయ శిలాజ ఇంధన పరిశ్రమల ప్రయోజనాలకు కొమ్ము కాసినట్లు స్పష్టంగా తేటతెల్లం అవుతున్నది.

### వాతావరణ పరిరక్షణకు నిధులు

అసలు ఈ పదానికి ఉన్న నిర్వచనాన్నే పక్కన పెట్టేశారు. వాతావరణానికి ఇప్పటికే జరిగిన నష్టాలను పూడ్చడానికి, వాతావరణ మార్పుల మూలంగా చవిచూస్తున్న పర్యవసానాలను చక్కదిద్దడానికి, కర్బన ఉద్గారాలను సున్నా స్థాయికి తీసుకువెళ్లే క్రమానికి అవసరమైన నిధులు కేటాయించాలనేది అసలు ఉద్దేశ్యం. అయితే ఇక్కడ రెండు ప్రధాన ప్రశ్నలు తలెత్తాయి. కార్యాచరణ ప్రణాళిక అమలు చెయ్యడానికి మొత్తంగా ఏ మేరకు నిధులు అవసరం అవుతాయి? ఆ మేరకు నిధులు సమకూర్చకోవడం ఎలా? ఈ రెండు ప్రశ్నల మీదే చర్చలు జరిగాయి. పర్యావరణ విఘాతానికి ప్రధాన కారణమైన అభివృద్ధి చెందిన దేశాలు అందుకుగాను పెద్ద మొత్తంలో మూల్యం చెల్లించాల్సి వుంది. అలా చేస్తే పర్యావరణాన్ని దెబ్బతీసింది అవేనని అర్థమైపోతుంది. అలా కాకుండా ఉండడం కోసం తమ వాటా నిధులను చాలా తక్కువ మొత్తంలోనే కేటాయిస్తున్నాయి. అది కూడా ఆ యా ప్రభుత్వాల నుండి మొత్తం గ్రాంట్ల రూపంలో కాకుండా, కొంత గ్రాంట్‌గానూ మిగిలింది బహుళజాతి ద్రవ్య సంస్థల నుండి కొంత అప్పుగానూ, కొంత ప్రైవేటు పెట్టుబడులు రూపంలోనూ, వర్ధమాన దేశాలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం రూపంలోనూ అందించాలని చూస్తున్నాయి. ఆ రీత్యా కాప్–29 సదస్సు తుది ఒప్పందం తమకు అనుకూలంగా ఉండేలా అభివృద్ధి చెందిన దేశాలు ఒత్తిడి చేశాయి. దీని మూలంగా వర్ధమాన దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దశలో ఉన్న ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు, ద్వీపకల్ప దేశాలు అలవిమాలిన అప్పుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉన్నది. 2009లో కాంకున్‌లో జరిగిన కాప్–10 సదస్సులో గ్రీన్‌హౌస్ వాయువుల కట్టడికి వివిధ రూపాల్లో 100 బిలియన్ డాలర్ల నిధులు కేటాయించాలని నిర్ణయించారు. 2015లో పారిస్ ఒప్పందంలో ఈ నిధుల మొత్తం ఖరారు చేసి 2020 నాటికి సమకూర్చాలని నిర్ణయించారు. 2022 నాటికి ఈ మొత్తం సమకూర్చినట్లే అని అభివృద్ధి చెందిన దేశాలు ప్రకటించేశాయి. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కో–ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒ.ఇ.సి.డి) సహా అనేక ఇతర స్వతంత్ర సంస్థలు చేసిన విశ్లేషణల్లో ఈ మొత్తంలో అత్యధిక భాగం రుణాల రూపేణా అందించాలని, ఇవి వర్ధమాన దేశాలకు భారం కానున్నాయని నిగ్గు తేల్చాయి. ఐక్యరాజ్య సమితి నియమించిన స్వతంత్ర నిష్ణాతుల కమిటీ అయితే అప్పుడు కేటాయించిన 100 బిలియన్ డాలర్లు లక్ష్యాలను సాధించడానికి ఎంత మాత్రం సరిపోవనీ, హీనపక్షంగా 1300 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయనీ, వర్ధమాన దేశాల అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకుంటే మరింత ఎక్కువ మొత్తంలో నిధులు అవసరం పడతాయని లెక్క తేల్చింది.

అయితే రెండు రోజులు పాటు జరిగిన కాప్–29 సదస్సులో చర్చలను ఆది నుండీ అభివృద్ధి చెందిన దేశాలు తమ ప్రయోజనాలకు అనుకూలంగా తిప్పుకునేందుకు ప్రయత్నించి చాలా మేరకు సఫలం అయ్యాయి. భారత్ సహా అనేక వర్ధమాన దేశాల అభ్యంతరాలను, వ్యతిరేకతలను పట్టించుకోకుండా ఏటా 300 బిలియన్ డాలర్ల నిధులు 2035 సంవత్సరం వరకూ కేటాయించాలన్న నిర్ణయం చేశాయి. ద్రవ్యోల్బణంతో సరిచూస్తే ఈ మొత్తం పారిస్ ఒప్పందంలో అంగీకరించిన 100 బిలియన్ డాలర్ల కన్నా తక్కువగా లెక్క తేలుతుంది.


ఇలాంటి అనామతు లెక్కలతో 2035 నాటికి పర్యావరణ మార్పులను అరికట్టడానికి వివిధ రూపాల్లో 1.3 ట్రిలియన్ డాలర్ల నిధులు ఖర్చు చేయనున్నట్లు ఆర్భాటపు ప్రకటనలు ఇచ్చాయి. పంచదార పూత పూసిన ఈ చేదు మాత్రలో వర్ధమాన దేశాలు దేశీయ వనరుల నుండి, స్వచ్ఛందంగా తమ వంతు వాటా ఇవ్వాలని షరతులు కూర్చారు. ఇంతకన్నా నయవంచన మరొకటి ఉండదు.

### కర్బన మార్కెట్లు

ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే ఆతిథ్య సంస్థలు తొలి రోజునే పారిస్ ఒప్పందంలోని ఆరవ అధికరణాన్ని అనుసరించి కర్బన వాణిజ్య ప్రమాణాలను నిర్ణయించడంలో ఒక ఒప్పందం కుదిరిందని ప్రకటించాయి. కొన్ని కారణాలరీత్యా ఇది ఇంత కాలంగా వాయిదా పడుతూ వచ్చింది. వర్ధమాన దేశాలు మార్కెట్ నిర్ధారిత ధరలకు తమ దగ్గర ఉన్న కార్బన్ క్రెడిట్లను అభివృద్ధి చెందిన దేశాలకు అమ్ముకుంటే 250 బిలియన్ డాలర్ల వ్యాపారానికి అవకాశం ఉందని ఆతిథ్య సంస్థలు ప్రకటించాయి.

# ట్రంప్ బెదిరింపు!

అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ మరోసారి మనదేశాన్ని బెదిరించాడు. తమ ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే ఏ దేశమైనా వాటి మీద పన్నులు విధిస్తే తాము కూడా దెబ్బకు దెబ్బతీస్తామని అలాంటి దేశాలలో భారత్ కూడా ఉందని ట్రంప్ విలేకర్ల సమావేశంలో చెప్పాడు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు చైనాపై వాణిజ్యపోరును ప్రారంభించటమే కాదు, మన దేశం నుంచి చేసుకొనే దిగుమతులపై ప్రాధాన్యత వ్యవస్థ విధానం(జిఎస్‌పి)లో భాగంగా ఇస్తున్న రాయితీలను కూడా రద్దు చేసిన పెద్దమనిషి ట్రంప్. మనదేశాన్ని తమ వలలోకి లాక్కొనేందుకు అంతకు ముందు అమెరికా విసిరిన బిస్కెట్ వంటిది ఆ రాయితీ. ట్రంప్ చర్యకు ప్రతిగా మనం కూడా అమెరికా ఉత్పత్తులపై పన్ను విధింపుకు పూనుకున్నాం. వాటి మీద ప్రపంచ వాణిజ్య సంస్థలో పరస్పరం మూడేసి కేసులు దాఖలు చేశారు. వాటిని పరిష్కరించుకోవాలని కొద్ది నెలల క్రితం ఇరుదేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. ఆ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు ట్రంప్ పూనుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమెరికా నుంచి మనం చేసుకొనే దిగుమతుల కంటే మన ఎగుమతులే ఎక్కువగా ఉండి వాణిజ్య మిగులులో ఉన్నాం. దాన్ని పూడ్చేందుకు తమ వస్తువులను కొనుగోలు చేయాలని లేకుంటే వాణిజ్యపోరుకు దిగుతానని హెచ్చరించటమే ట్రంప్ మాటల అంతరార్థం. పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటమనే పదం ఎంతో ముఖ్యం. వారు ఒక సైకిలు పంపితే మేము మరో సైకిలు పంపుతాం. వారు గనుక వంద లేదా రెండువందల శాతం పన్ను విధిస్తే మేమూ అదే చేస్తాం. చైనా, బ్రెజిల్, భారత్ వంటి దేశాలు అలా చేస్తున్నాయన్నాడు. వారు మార్చుకుంటే మంచిది లేకుంటే మేమూ అదే చేస్తాం అన్నాడు.ప్రపంచ వాణిజ్య సంస్థ సమాచారం ప్రకారం 2023లో రక్షణ చర్యల్లో భాగంగా తృణధాన్యాలపై 193శాతం, పాల ఉత్పత్తుల మీద 188, ఖనిజాలు,లోహాలపై 187, నూనెగింజలు, ఖాద్యతైలాలపై 164, పానీయాలు, పొగాకుపై 150, పండ్లు, కూరగాయల్కట 132, రసాయనాలపై 56, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలపై 53, చేపలు, వాటి ఉత్పత్తులపై 35శాతాల చొప్పున అమెరికా దిగుమతి పన్ను విధిస్తున్నది. దాని నిర్వాకం ఇలా ఉంటే ఇతర దేశాలపై ఎదురుదాడికి దిగుతున్నది.



జో బైడెన్‌తో మన దేశం కుదుర్చుకున్న అవగాహన ప్రకారం ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై పన్ను తగ్గి ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయని ఆ రంగాల వారు ఆశిస్తుండగా ట్రంప్ చేసిన తాజా ప్రకటనతో పరిస్థితి తిరిగి మొదటికి వస్తుందా? అన్న అనుమానం కలుగుతున్నది. అయితే మీ ఇల్లు మా ఇంటికి ఎంత దూరమో మాదీ అంతే అన్న లోకోక్తి తెలిసిందే. అమెరికా లేకపోతే పూట గడవదు అనే పరిస్థితి ఎవరికీ లేదు, అమెరికాతో సహా అన్ని దేశాలూ ఏదో ఒకదాని కోసం ఇతరుల మీద ఆధారపడాల్సినవే. జపాన్ సంస్థ నోమురా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు వెల్లడించిన నివేదికలో ట్రంప్ గెలిస్తే రెండు దేశాల మధ్య ఉన్న వాణిజ్య విబేధాలను పక్కన పెడతాడని, చైనాపై ఆంక్షలను పెంచుతాడని, దాని స్థానంలో భారత్‌ను ముందుకు తెస్తాడని, అది ఎంతో ఉపయోగమని చెప్పింది. ఇక ట్రంప్ గతానికి వస్తే మన దేశం గురించి అన్న మాటలు ఇన్నిన్ని కాదు. అయినప్పటికీ 'అబ్‌కి బార్ ట్రంప్ సర్కార్' అంటూ ప్రధాని నరేంద్రమోడీ అమెరికా వెళ్లి మరీ అక్కడ ప్రచారం చేసి వచ్చారు.అయితే గత ఎన్నికల్లో ట్రంప్ మట్టికరిచాడు.మోడీ పరువు గంగలో కలిసింది. దిగుమతి పన్నులను భారత్ దుర్వినియోగపరుస్తున్నదన్నాడు ట్రంప్. ప్రపంచంలో ఎక్కువ మొత్తాలను విధిస్తున్న దిగుమతి పన్నుల చక్రవర్తి వంటి పదాలతో అవమానించాడు. అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌ను పక్కన పెట్టాలన్న బ్రిక్స్ దేశాలు వెనక్కు తగ్గి అలాంటిదేమీ లేదని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేకుంటే ప్రతికూల చర్యలు తప్పవని బెదిరించాడు. ఇటీవలి సంవత్సరాలలో మనదేశ విదేశీ వాణిజ్య భాగస్వాములలో చైనా, అమెరికా ఒకటి రెండు స్థానాలలో ఉంటున్నాయి. ట్రంప్ ఎన్ని మాటలు మాట్లాడినా అమెరికా అధ్యక్షుడు భారత్‌కు మిత్రుడని, రెండుదేశాల సంబంధాలు మరింతగా విస్తరిస్తాయని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వంటివారు పొగుడుతూనే ఉన్నారు. హెచ్1బి వీసాల గురించి అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. గడచిన పదేండ్లలో చూస్తే అవి తగ్గాయి తప్ప పెరగలేదు. అమెరికా విధాన జాతీయ సంస్థ (ఎన్ఎఫ్ఏపి) సమాచారం ప్రకారం 2014–15లో ఉన్న వీసాల సంఖ్యతో పోలిస్తే ఎనిమిదేండ్ల కాలంలో 75శాతం తగ్గాయి, అమెరికాలోని మనదేశ కంపెనీల రిక్రూట్‌మెంట్లు కూడా తగ్గాయి. అమెరికాకు అగ్రస్థానమే తన లక్ష్యం అని చెబుతున్న ట్రంప్ అధ్యక్షుడుగా కొలువు తీరాక నిజంగా ఏం చేస్తాడో చూడాల్సి ఉంది.

# 'జమిలి' నిరంకుశం!

అన్నివైపుల నుండి వ్యతిరేకత వస్తున్నా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' లక్ష్యంగా రూపొందించిన వివాదాస్పద జమిలి (రాజ్యాంగ సవరణ) బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. ప్రతిపక్ష పార్టీలు ఈ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని, ప్రజాస్వామ్య స్వరూపంపైన, సమాఖ్యవాదంపైన దాడిగా దీనిని అభివర్ణించడం సరైనదే! రాష్ట్ర అసెంబ్లీ పదవీ కాలాన్ని కేంద్ర పదవీ కాలంలోకి మార్చడం రాజ్యాంగానికి ద్రోహం చేయడమేనని విమర్శించాయి. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు ఉద్దేశించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, అలాగే లోక్‌సభ ఎన్నికలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ విషయమై ఓటింగ్ కోరగా 269 మంది సభ్యులు రాజ్యాంగ సవరణ బిల్లును సమర్పించడానికి మద్దతు ఇవ్వగా 198 మంది సభ్యులు వ్యతిరేకించారు. బిల్లు అంతిమంగా నెగ్గడానికి మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. కానీ ఆ పరిస్థితి లేకపోయినా మోడీ ప్రభుత్వం బిల్లును బుల్డోజ్ చేయడం నిరంకుశ పోకడలకు నిదర్శనం. ఏమైనప్పటికీ ప్రజెంటేషన్ దశలోనే తీవ్ర వ్యతిరేకత రావడంతో బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపక తప్పలేదు.




సమగ్ర అధ్యయనం, విస్తృత చర్చల తర్వాతే బిల్లు తీసుకొచ్చామని, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిందని మంత్రి మేఘ్నవాల్ లోక్‌సభకు సుతిమెత్తగా వివరించారు. కానీ, 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అనే భావన రాజ్యాంగంలోని ఫెడరలిజంతో సహా దాని మౌలిక స్వరూపానికి విరుద్ధం. 'బిల్లులోని నిబంధనలు శాసన వ్యవస్థ అధికార పరిధిని ఉల్లంఘించేవిగా ఉన్నాయి. లోక్‌సభ పదవీకాలం ప్రకారం శాసన సభల పదవీకాలం నిర్ణయించబడదు. చట్టసభలు విడివిడిగా ఉంటాయి. ఈ బిల్లుతో అధిక కేంద్రీకరణ అమలులోకి వస్తుంది. సభల కాలవ్యవధి, ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనే అధికారాలను ఎన్నికల కమిషన్‌కే వదిలేస్తున్నారు. అలా అయితే ఒక వ్యక్తి కోరిక నెరవేర్చడం కోసమే ఈ బిల్లులను పెట్టినట్లు ఉంటుంది' అన్న ప్రతిపక్ష ఎంపీల విమర్శ అక్షర సత్యం. ఈ బిల్లుతో దేశ గణతంత్ర రాజ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ%ొ% రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవని, కానీ ఈ బిల్లుతో ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ పెత్తనం కిందికి వెళ్లిపోతాయన్న సిపిఎం ఎంపి అమ్రా రామ్ ఆందోళన ఈ దేశంలోని ప్రజాస్వామ్య ప్రియులందరిదీను. దేశంలో ఒక్కో రాష్ట్రం ఒక్కో రకమైన భాష, తమదైన అధికార వికేంద్రీకరణ కలిగి ఉన్నాయి. వాటిపై రాష్ట్రాలకు గల హక్కును కేంద్రం ఎలా లాక్కొంటుంది? కానీ ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రాంతీయ పార్టీలు మూడూ ఈ బిల్లును సమర్థించడం ఆత్మహత్యా సదృశం. జమిలి ఎన్నికల వల్ల ఎన్నికల వ్యయం తగ్గుతుందన్న మాట సర్వాబద్ధం. మోడీ సర్కారుకు ఊపిరి పోస్తూ ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న జెడియు నుంచి ఎవరూ బిల్లుకు మద్దతుగా మాట్లాడకపోవడం గమనార్హం. ప్రస్తుతానికి పక్కన పెట్టినా పంచాయతీలు, స్థానిక సంస్థల ప్రాథమిక సూత్రమైన వికేంద్రీకరణ స్ఫూర్తికే పూర్తి విరుద్ధమైనది. కీలకమైన 'స్థానికత' మాయమవుతుంది కదా! గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అవగాహనకే ఇది విఘాతం. గత 75 ఏళ్లలో ప్రభుత్వాలు ఎలా ఏర్పడ్డాయో, పార్లమెంట్, శాసనసభలు ఎలా ఏర్పడ్డాయో మనం చూశాం. స్థానిక సంస్థలకు, వాటికి నిధులు, విధులు, అధికారాల కల్పనకూ సాగిన ఉద్యమాలు, చేసిన పాలనా సంస్కరణలు చరిత్రలో చాలా ఉన్నాయి. వాటన్నిటికీ పాతర వేసే ఈ జమిలి ఎన్నికల ప్రతిపాదనతో దేశంలో కేంద్రీకృత నిరంకుశ రాజకీయ వ్యవస్థ నెలకొంటుంది. అది ఏక పార్టీ పాలనకూ ఆ తరువాత ఏక వ్యక్తి నియంతృత్వానికి దారి తీసే ప్రమాదం వస్తుంది. నిరంకుశమైన జమిలి ఎన్నికల ప్రతిపాదనను అన్ని ప్రజాస్వామ్య సంస్థలు, యావత్ దేశ పౌరులు ఐక్యంగా వ్యతిరేకించాలి. భారత రాజ్యాంగాన్ని, దేశంలో ప్రజాస్వామ్యాన్నీ కాపాడుకోవాలి

# జనన ధ్రువీకరణగా ఆధార్ చెల్లదు

## -పాస్‌పోర్టు దరఖాస్తుకు ముందే జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజా స్వేచ్ఛ
పాస్‌పోర్టు దరఖాస్తుదారుల్లో అనేక మంది జనన ధ్రువీకరణ పత్రం కింద ఆధార్‌కార్డును సమర్పిస్తుండటంతో చెల్లుబాటు కావడం లేదు. కొందరు అలా చేయడంతో మంజూరు ప్రక్రియ పెండింగ్‌లో పడుతోంది. మరోసారి రీషెడ్యూల్ చేసుకొని అధికారులు సూచించిన తేదీన పత్రాలు అందజేసేసరికి వారం నుంచి పది రోజులు వృథా అవుతోంది. దీంతో పాస్‌పోర్టు చేతికందడానికి మరికొంత సమయం వేచిచూడాల్సి వస్తోంది. ఐదు పాస్‌పోర్టు సేవాకేంద్రాలు, 14 పోస్టాఫీసు పాస్‌పోర్టు కేంద్రాల్లో రోజూ 3,800 పాస్‌పోర్టులు జారీ అవుతుండగా.. 200 దరఖాస్తులు సరైన పత్రాలు సమర్పించకపోవడంతో తిరస్కరణ లేదా పెండింగ్‌లో పడిపోతున్నాయి. దరఖాస్తు చేసేముందే జాగ్రత్తలు తీసుకుంటే ఈ పరిస్థితి తలెత్తదని అధికారులు సూచిస్తున్నారు. తత్కాల్‌లో అయితే మూడు, సాధారణ పాస్‌పోర్టు కోసం దరఖాస్తుచేస్తే రెండు ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ఈ వివరాలన్నీ అధికారిక వెబ్‌సైట్ %ట్రజూం://ఌఌఌ.జూఖుంంజూశీటీఅఅ౦ఌఖు.ద్రశీజ. అఅ%/ లో 'బిఫోర్ యు అప్లై'లో డాక్యుమెంట్ అడ్వైజర్ విభాగాన్ని పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు. ఇందులో మొదటిసారి దరఖాస్తు చేస్తున్నవారితో పాటు రీఇష్యూ, పీసీసీ,డిప్లొమాటిక్ పాస్‌పోర్టు తదితరాలకు సమర్పించే ధ్రువపత్రాల వివరాలున్నాయని తెలిపారు.

**నివాస ధ్రువీకరణకు..**

నివాస ధ్రువీకరణ పత్రంగా నల్లా బిల్లు,టెలిఫోన్ లేదా పోస్ట్‌పెయిడ్ మొబైల్ బిల్లు, విద్యుత్తు బిల్లు,


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి


ఇన్‌కంట్యాక్స్ అసెస్‌మెంట్ ఆర్డర్,ఎన్నికల కమిషన్ ఫొటో ఐడీ,ప్రూఫ్ ఆఫ్ గ్యాస్ కనెక్షన్, ప్రముఖ కంపెనీల్లో పనిచేసేవారు అయితే ఆ సంస్థ జారీ చేసిన చిరునామా ధ్రువీకరణ పత్రం, జీవిత భాగస్వామి పాస్‌పోర్టు ఉంటే ఆ కాపీ,మైనర్లు అయితే తల్లిదండ్రుల పాస్‌పోర్టు కాపీ, (మొదటి,చివరి పేజీ,కుటుంబ వివరాలు పేర్కొన్న కాపీ), ఆధార్‌కార్డు,రెంట్ అగ్రిమెంట్, నగదు లావాదేవీలు జరుపుతున్న బ్యాంకు పాస్‌బుక్ (షెడ్యూల్డ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు,షెడ్యూల్డ్ ప్రయివేటు సెక్టార్ ఇండియన్, ప్రాంతీయ బ్యాంకులు)లలో ఏదేనీ ఒకదాన్ని సమర్పించవచ్చు.

**జనన ధ్రువీకరణకు..**

సాధారణ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసేవారు..జనన ధ్రువీకరణ పత్రం కోసం కింది 8 పత్రాలలో ఏదైనా ఒకదాన్ని సమర్పించొచ్చు. 1.రిజిస్ట్రార్ ఆఫ్ బర్త్ అండ్ డెత్స్ లేదా మున్సిపల్ కార్పొరేషన్ నుంచి జారీ చేసిన ధ్రువపత్రాలు. 2. పదోతరగతి మెమో,3. ప్రభుత్వ జీవిత బీమా సంస్థల నుంచి జారీ అయిన పాలసీ బాండ్. 4. ప్రభుత్వ ఉద్యోగులు అయితే సర్వీస్ రికార్డు కాపీ,విశ్రాంత ఉద్యోగులు అయితే పే పెన్షన్ ఆర్డర్ కాపీని సదరు శాఖకు చెందిన పరిపాలన విభాగం నుంచి అటెస్టేషన్ చేయించి ఇవ్వాలి. 5.ఎన్నికల ఫొటో ఐడెంటిటీ కార్డు. 6. ఆదాయపన్నుశాఖ జారీ చేసిన పాన్‌కార్డు (పుట్టిన తేదీ అందులో ఉండాలి). 7.రవాణాశాఖ జారీ చేసిన డ్రైవింగ్ లైసెన్స్, 8 అనాథాశ్రమంలో పెరిగినవారైతే అనాథ శరణాలయం అధిపతి డిక్లరేషన్ ఇవ్వాలి.చైల్డ్‌కేర్ హోమ్‌లో పెరిగితే అక్కడి అధిపతి లెటర్‌హెడ్‌పై పుట్టిన తేదీని ధ్రువీకరించాలి.

# ముస్త్యాల గ్రామ పోస్ట్ ఆఫీస్ ను మారుస్తున్నట్టుగా వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం






ప్రజా స్వేచ్ఛ
ముస్త్యాల గ్రామ పోస్ట్ ఆఫీస్ ను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే ప్రచారం ముస్త్యాల గ్రామ సోషల్ మీడియా గ్రూపులలో వైరల్ చేస్తున్న అంశంపై ఈరోజు 19 డిసెంబర్ 2024 గురువారం రోజున ముస్త్యాల గ్రామ పోస్ట్మాస్టర్ ఉమగొని సత్తయ్య గారిని సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం పోస్ట్ ఆఫీస్


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

లోని వివరాలను, సమాచారాన్ని ముస్త్యాల పోస్ట్ ఆఫీస్ ను తరిగొప్పుల మండల కేంద్రానికి మార్చబోతున్నారని ప్రచారం జరుగుతున్న దానిపై పై అధికారుల ఉత్తర్వులు ఏమైనా ఉంటే ఆ కాపీలను ఇవ్వాలని కోరిన సిపిఎం నాయకులు కొంగరి వెంకట మావో, ఎండి ఎజాస్, గుండ్ర రవీందర్, కెంచు కృష్ణ. ప్రస్తుతానికి ఎలాంటి ఉత్తర్వులు నాకు రాలేదని తెలియజేసిన పోస్ట్మాస్టర్, మిగతా వివరాలను త్వరలో రాతపూర్వకంగా అందిస్తానని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ నిరాధారమైన పుకార్లను చేయవద్దని గ్రామస్తులకు సూచించడం జరిగింది. ముస్త్యాల నుండి తరిగొప్పులకు పోస్ట్ ఆఫీస్ ను మారుస్తున్నట్టుగా నిన్న, మొన్న గ్రామ వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేసిన వారి వద్ద ఏమైనా పోస్టల్ అధికారుల నుండి వచ్చిన ఉత్తర్వులు ఉంటే గ్రామ వాట్సాప్ గ్రూపుల్లో పెట్టగలరని కోరడం జరిగింది. అనవసరపు అనుమానాలతో తమకు తాముగా ఊహించుకొని ముస్త్యాల గ్రామ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వకూడదని వారు కోరడం జరిగింది. పోస్టల్ డిపార్ట్మెంట్ లో ముస్త్యాల పోస్ట్ ఆఫీస్ ను తరిగొప్పులకు తరలించాలనే ఆలోచన ఏమైనా ఉంటే ఈ ఆలోచనను విరమించుకోవాలని పోస్టల్ అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.

# అడ్డగోలు పార్కింగ్ తో అవస్థలు

## -రోడ్డుపైనే పత్తి లారీల పార్కింగ్
## -ప్రయాణికులకు తప్పని తిప్పలు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 19 ప్రజా స్వేచ్ఛ
అడ్డగోలుగా రహదారిపై లారీల పార్కింగ్ కారణంగా ప్రయాణికులు అష్టకష్టాలు పడుతున్నారు. నిత్యం ఆ రోడ్డు వెంట వెళ్ళే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారిని పట్టించుకునే వారే లేకుండా పోయారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని అయ్యప్ప టెంపుల్ సమీపంలో నుండి జంగోనిగూడ వెళ్ళే రహదారిపైనే పత్తి లారీలు ఎక్కువ సంఖ్యలో పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఈ రోడ్డుపై ట్రాఫిక్ కు నిరంతరం తీవ్ర అంతరాయం కలుగుతుంది. గత నెల రోజులుగా నడిరోడ్డుపై లారీలను దర్జాగా పార్కింగ్ చేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. అయ్యప్ప టెంపుల్ సమీపంలో హరిహర స్పిన్నింగ్ మిల్ కు పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో రోడ్ కు ఇరువైపులా పెద్ద పెద్ద లారీలను ఆపడంతో అటుగా వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ విషయమై అదికారులు చొరవ చూపి సమస్య పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన గద్వాల కోర్టు న్యాయమూర్తి గంట కవితా దేవి





గద్వాల జిల్లా బ్యూరో, డిసెంబర్ 19ప్రజా స్వేచ్ఛ
గద్యాల పట్టణంలోని బురద పేటలో ప్రభుత్వ ఉన్నత ప్రాథమిల పాఠశాలను గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణను పరిశీలించి వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వల్ల విద్యార్థులతో పాటు కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకునేలా సూచనలు చేస్తామన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పట్టిక మెనూ ప్రకారం విధ్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మీ మొక్క సమస్యలను రాత పూర్వకంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలని సూచించారు. ఆమె వెంటా ఉపాద్యాయులు ఉన్నారు.

# ఆక్స్ ఫర్డ్ హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవం



కొందుర్గు,డిసెంబర్ 19 ప్రజా స్వేచ్ఛ
కొందుర్గు గ్రామంలోని ఆక్స్ ఫార్డ్ హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. తర్వాత ఆటపాటలతో అలరించారు. స్కూల్ ప్రిన్సిపాల్ జోసెఫ్ మాట్లాడుతూ.. నిజ జీవితంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.

# బలగం మొగిలయ్య ఇక లేరు

## -టాలీవుడ్ ఇండస్ట్రీలో విషాదం

నర్సంపేట ,19డిసెంబర్,ప్రజా స్వేచ్ఛ
తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది.నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన జానపద కళాకారుడు,బలగం సినిమాలో నటించిన మొగిలయ్య స్వర్గస్తులయ్యారు.ఏడాది కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితోపాటు గుండెకు సంబందించిన వ్యాధితో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం కన్నుమూశారు.కాగా జబర్దస్త్ ఫేమ్,డైరెక్టర్ వేణు దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం బలగం. తెలంగాణ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. మొగిలయ్య దంపతులు సినిమా క్లైమాక్స్ లో పాడిన తోడుగా మాతో ఉండి నీడగా మాతో నడిచి అనే పాటతో మొగిలయ్య పాపులర్ అయ్యారు.ఆయన మృతిపట్ల ఇండస్ట్రీకి చెందిన పలువురు సంతాపం తెలిపారు.

## అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు రద్దు చేసేటట్లు అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేయాలి

-మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 19 రామన్నపేట ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రామన్నపేటలో ఏర్పాటు చేయబోయే ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కి అనుమతులు ఇవ్వడం లేదని ఇక్కడ ఏర్పాటు చేయబోము అని స్పష్టమైన ప్రకటన చేయాలని తెలియజేయడం జరిగింది అలాగే అందులో ఉన్న ప్రభుత్వ భూమిని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వాళ్లకు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ గొరిగే నరసింహ పున్న వెంకటేశం ఎండి అమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ఎస్కే చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ మిరియాల మల్లేశం బొడ్డు అల్లయ్య ల వవణం రాము ఆవుల శ్రీధర్ ఎడ్ల రామచంద్రారెడ్డి ఎండి మోసబ్ చిన్న పాక రమేష్ నల్ల సైదులు చెరుకు ఉపేందర్ శివరాత్రి కుమార్ బాసాని రాజు బద్రి నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది

## మానవత్వాన్ని చాటుకున్న తాజా మాజీ ఉపసర్పంచ్



ప్రజా స్వేచ్ఛ, డిసెంబర్ 19, నర్సాపూర్ ప్రతినిధి
అధికారం శాశ్వతం కాదని, చేసిన సేవలే సుదీర్ఘకాలం గుర్తుండి పోతాయని నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ పేర్కొన్నారు. నర్సాపూర్ లోని స్థానిక వృద్ధాశ్రయం లో రెడ్డిపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ కుమారుడు శ్రీశాంత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఉదయం వృద్ధులకు టిఫిన్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అని ప్రతి ఒక్కరూ సేవ దృక్పథం అలవర్చుకోవాలని అన్నారు.

## మా కుటుంబంలో జన్మదినాలు మాకు వేడుకలు కావు సామాజిక బాధ్యతలు

-మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి.



ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 19 ఘట్కేసర్
తన కుమార్తె సరయు పుట్టిన రోజు సందర్భంగా వై ఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే సామాజిక సేవా పరంపరను కొనసాగిస్తూ పోచారం మున్సిపాలిటీ వికలాంగుల కాలనీలో నివాసముంటున్న వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ అవసరాలను గుర్తించి,కుటుంబంలో వేడుక రోజుల్లో సేవా కార్యక్రమాల ద్వారా మంచిని పంచుతున్న సుదర్శన్ రెడ్డి కి వారి కుమార్తెలు కలకాలం ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు సురేష్ నాయక్ రాష్ట్ర నాయకులు గొంగల్ల బాలష్ అజయ్ యాదవ్ శివ నాయక్ అనిల్ వికలాంగుల కాలనీ అధ్యక్షులు ఉపేందర్ నాయకులు పాల్గొన్నారు

## నేడు ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో డయల్ యువర్ డీఎం.



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి చెంగిచెర్ల, డిసెంబర్ 19:
ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి గాను నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో గురువారం ఆమే మాట్లాడుతు డిపో పరిధిలోని పలు రూట్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రయాణికుల సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు గాను డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల మద్య డిపో మేనేజర్ సెల్ నెంబర్ 78930 88433 నెంబర్ సంప్రదించాలని ఆమె కోరారు.

# అయ్యప్ప స్వాములు క్షేమంగా ప్రయాణించండి

-భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్



ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 19 భైంసా ప్రతినిధి
కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి వాహనాల్లో వెళ్లే స్వాములు క్షేమంగా ప్రయాణించాలని భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ సూచించారు. గురువారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో భైంసా కాలనీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో వాహనాల్లో శబరి యాత్రకు వెళ్లే స్వాముల కొరకు ఉచితంగా ప్రథమ చికిత్స కిట్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల్లో శబరిమల కు వెళ్లే స్వాములు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా వాహన చోదకులు సైతం అతివేగమే ప్రమాదానికి కారణమైన విషయాన్ని మరవద్దని సూచించారు. రాత్రి సమయాల్లో ప్రయాణించే సమయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. యాత్రకు వెళ్ళే ముందు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా దూర ప్రయాణం కావడంతో డ్రైవర్లు సైతం వేగంపై నియంత్రణ ఉంచుకోవాలని పేర్కొన్నారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు ప్రథమ చికిత్స కిట్లను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఆధ్యాత్మికంతో పాటు సేవాభావం సైతం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ఆశమొల్ల మోహన్, గురుస్వాములు శివాజీ, భూమేష్, సాయిబాబా, సర్కిల్ సిఐలు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మెనూ అమలులో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు





-బాలికల స్కూల్, కాలేజ్ కలెక్టర్ ఆకస్మిక పరిశీలన
-కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజా స్వేచ్ఛ, డిసెంబర్ 19, కొల్చారం ప్రతినిధి
విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, విద్యార్థుల మెనూ, డైనింగ్ హాల్ డార్మెంటరీ, స్టోర్ రూమ్ సంబంధిత వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుతూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులు కలిగించి ఉత్తమ విద్యా బోధన అందించాలని, నూతన మెనూ సక్రమంగా అమలు చేయాలని, మెనూ తయారు చేసే విధానంలో నైపుణ్యత సంపాదించుకునేలా వంట మాస్టర్లకు అవగాహన అవసరమని చెప్పారు. వంట వండడం వడ్డించడం అనే విధానాలు మార్పులు కనపడాలన్నారు మెనూ అమలపరిచే విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు విద్యార్థినిలుఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొల్చారం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో క్రీడలు, బృంద స్ఫూర్తిని చాటే 'లక్ష్య' ప్రారంభం

-క్రీడా జ్యోతిని వెలిగించి, వేడుకలు ప్రారంభమైనట్లు ప్రకటించిన
-ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు





ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 19 పటాన్ చేరు ప్రతినిధి
గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) హైదరాబాద్ లో రెండు రోజుల అంతర్ కళాశాల క్రీడా పోటీలను 'లక్ష్య-2024' పేరిట గురువారం సగర్వంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు క్రీడా జ్యోతిని వెలిగించి, పోటీలు ప్రారంభమైనట్లు లాంఛనంగా ప్రకటించారు. విద్యార్థులంతా వివిధ క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించడంతో పాటు బృంద స్ఫూర్తి, సాహచర్యాన్ని ప్రోత్సహించే సమ్మిళిత, ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేశారు. ఈ క్రీడలు కేవలం పోటీకి సంబంధించినదే కాదని, ఇది నేర్చుకోవడం ఎదగడం, తోటి విద్యార్థులతో శాశ్వత సంబంధాలను ఏర్పరచుకోవడమని ప్రొఫెసర్ డీ.ఎస్.రావు ఉద్బోధించారు. ఔత్సాహిక విద్యార్థులను ఎమరాల్డ్, డైమండ్, పెరల్, రూబీ, టోపాజ్, సఫైర్ పేరుతో ఆరు బృందాలను ఏర్పాటు చేసి, వారిలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభ, నాయకత్వ లక్షణాలు వెలికితీసేలా ప్రోత్సహిస్తున్నారు. విజేతలకు పతకాలు, ట్రోఫీలతో పాటు ప్రశంసా పత్రాలను కూడా అందజేయనున్నారు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జీఎస్బీ డైరెక్టర్ ఇన్ ఛార్జి డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, ఇందులో పాల్గొనే వారికి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశంతో పాటు విలువైన పాఠాలను స్వయంగా నేర్చుకుని, తమంత తాముగా ఎదగడానికి వేదికగా ఆమె అభివర్ణించారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ, 'లక్ష్య' వంటి పోటీలు అమూల్యమైన అనుబంధాలను ఏర్పరచడమే గాక, మంచి స్నేహాలను కూడా సృష్టిస్తాయన్నారు. స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ నారాయణరావు చౌదరి వందన సమర్పణతో ప్రారంభోత్సవ వేడుకలు ముగిశాయి.టోపాజ్, ఎమరాల్డ్ జట్ల మధ్య ఉత్కంఠభరితమైన క్రికెట్ మ్యాచ్ తో పోటీలు శ్రీకారం చుట్టుకుని, అందులో పాల్గొనేవారి ఉత్సాహాన్ని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శింపజేశాయి. పీజీ ప్రోగ్రామ్ చైర్ పర్సన్లు డాక్టర్ శశికాంత్ కొంపెల్లి, డాక్టర్ ఎ.సుబ్రహ్మణ్యం తదితరులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అధ్యాపక సమన్వయకర్త డాక్టర్ రూపలత, విద్యార్థి సమన్వయకర్తలు యతేష్, రఘులతో కలిసి ఈ పోటీలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పలువురు అధ్యాపకులు, సిబ్బంది ప్రతి ఈవెంట్ లో విద్యార్థులకు మద్దతిస్తూ, వారిని ఉత్సాహపరిచారు. ఒక్కో జట్టు ఒక్కో రంగు దుస్తులు ధరించి, మొత్తం క్రీడా మైదానంతా వర్ణశోభితంగా మారి, విద్యార్థుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది

# ఉరివేసుకొని వ్యక్తి మృతి

రామన్నపేట ప్రతినిధి డిసెంబర్ 19ప్రజా స్వేచ్ఛ
రామన్నపేట మండలం నిర్నేముల గ్రామానికి చెందిన నోముల స్వామి వయసు 36 సంవత్సరాలు వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు అతనికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఇంట్లో చిన్న చిన్న గొడవల కారణంగా మనస్పర్ధానికి గురై ఉరివేసుకొని చనిపోవడం జరిగింది అనివారి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్సై పి మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు.



## బిజినెస్

# రూపాయి బేజారు

**-మరో మూడు పైసలు కోల్పోయి 84.94కి పడిపోయిన విలువ**



రూపాయికి మరిన్ని చిల్లులు పడ్డాయి. రోజుకొక కనిష్ఠ స్థాయికి జారుకుంటున్న విలువ బుధవారం చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడం, వడ్డీరేట్ల తగ్గింపుపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ తీసుకునే నిర్ణయం కోసం ట్రేడర్లు వేచి చూసే ధోరణిలో ఉండటంతో కరెన్సీ మరింత పతనమైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 3 పైసలు పతనం చెంది చారిత్రక కనిష్ఠ స్థాయి 84.94కు జారుకున్నది. దిగుమతిదారులు, విదేశీ బ్యాంకుల నుంచి డాలర్‌కు అనూహ్యంగా మద్దతు లభించడంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా తమ నిధులను తరలించుకుపోవడం మార్కెట్లో మదుపరుల సెంటిమెంట్‌ను నిరాశపరిచింది. 84.92 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీ ఎక్సేంజ్ రేటు ఇంట్రాడేలో 84.95 కనిష్ఠ స్థాయికి జారుకున్నది. చివరకు మూడు పైసలు నష్టపోయి 84.94 వద్ద ముగిసింది. మంగళవారం కూడా కరెన్సీ 84.91కి పడిపోయిన విషయం తెలిసిందే. దేశీయ ఈక్విటీ మార్కెట్లు బలహీనంగా ఉండటం, రెండో త్రైమాసికంలో భారత వృద్ధిరేటు మందగించడంతో రూపాయిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నదని మిరాయ్ అసెట్ షేర్‌ఖాన్ రీసర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరీ తెలిపారు. డాలర్ మరింత బలోపేతంకావడం, ఎఫ్ఐఐలు భారీగా నిధులను ఉపసంహరించుకోవడం కూడా పతనానికి ఆజ్యంపోసిందన్నారు. అమెరికా కరెంట్ ఖాతా లోటు, గృహాల విక్రయాల డాటా విడుదలకానుండటం మదుపరులు వేచిచూసే ధోరణి అవలంభిస్తున్నట్లు చెప్పారు. ఇలాగే కొనసాగితే త్వరలో రూపాయి 85.20 స్థాయికి పడిపోయే ప్రమాదం ఉన్నదని ఆయన హెచ్చరించారు. రూపాయి భారీగా పతనంకావడంతో దిగుమతులకోసం భారీగా నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. ఇప్పటికే దిగుమతులు కోసం అధికంగా నిధులు వెచ్చిస్తున్న కేంద్రానికి రూపాయి గుదిబండగా మారింది.

# 79 వేల దిగువకు పుత్తడి


**మరో రూ.1,000 వరకు తగ్గిన తులం ధర**



బంగారం ధరలు శాంతించాయి. ఆభరణాల వర్తకులు, అంతర్జాతీయంగా డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొచ్చాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.800 దిగొచ్చి రూ.79 వేల దిగువకు రూ.78,300కి పడిపోయింది. అంతకుముందు ఇది రూ.79,100 గా ఉన్నది.అమెరికా ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరే ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ట్రేడర్ వెల్లడించారు. కిలో వెండి ఏకంగా రూ. 2,000 తగ్గి రూ.90 వేలుగా నమోదైంది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.710 తగ్గి రూ.77,130కి దిగిరాగా, 22 క్యారెట్ ధర రూ.650 తగ్గి రూ.70,700కి తగ్గింది. ఇదిలా ఉంటే అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,634 డాలర్లకు, వెండి 29.90 డాలర్లకు తగ్గాయి.

# డీమార్ట్ టాప్.. ఆ తర్వాత జొమాటో, స్విగ్గీ


**-స్వయంకృషితో ఎదిగిన దేశీయ కంపెనీల జాబితా ప్రకటించిన హురున్**




రాధాకిషన్ దమానీ నేతృత్వంలోని సూపర్‌మార్కెట్ బ్రాండ్ డీమార్ట్.. దేశంలోనే స్వయంకృషితో ఎదిగిన సంస్థల్లో అత్యంత విలువైనదని బుధవారం విడుదలైన జాబితాలో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ ప్రైవేట్, హురున్ ఇండియా పేర్కొన్నాయి. సెల్ఫ్-మేడ్ ఎంటర్‌ప్రెన్యూర్ ద్వారా 2000వ సంవత్సరం తర్వాత ఏర్పడ్డ 200 కంపెనీలతో ఓ లిస్ట్‌ను ఐడీఎఫ్‌సీ ఫస్ట్, హురున్ తయారు చేశాయి.ఇందులో రూ.3.42 లక్షల కోట్ల విలువతో డీమార్ట్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాది డీమార్ట్ యాజమాన్య సంస్థ అవెన్యూ సూపర్‌మార్కెట్స్ విలువ 44 శాతం పుంజుకున్నట్టు తెలిపింది. ఇక డీమార్ట్ తర్వాత ఫుడ్ డెలివరీ యాప్స్ జొమాటో, స్విగ్గీ ఉన్నాయి.

# తటస్థ వేదికల్లో ఇండియా వర్సెస్ పాకిస్థాన్.. చాంపియన్స్ ట్రోఫీకి ఐసీసీ లైన్ క్లియర్

భారత్ వర్సెస్ పాకిస్థాన్ అంటేనే హైవోల్టేజ్ సమరం. అయితే ఇక నుంచి ఆ రెండు దేశాలు తటస్థ వేదికలపై పోరాడనున్నాయి. దీనిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీంతో వచ్చే ఏడాది పాకిస్థాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా ఐసీసీ లైన్ క్లియర్ చేసింది. ఇక నుంచి పాకిస్థాన్, ఇండియా మధ్య జరిగే వన్డే మ్యాచ్‌లను తటస్థ వేదికలపై నిర్వహించనున్నట్లు ఐసీసీ ప్రకటించింది. 2024 నుంచి 2027 మధ్య ఐసీసీ నిర్వహించే అన్ని టోర్నీల్లో.. భారత్, పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికలపై జరుగుతాయని ఐసీసీ తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది. అయితే 2028లో పాకిస్థాన్‌లో జరిగే మహిళల టీ20 వరల్డ్‌కప్‌కు కూడా ఈ నిబంధన వర్తించనున్నది.ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన ఇండియా మ్యాచ్‌లన్నీ యూఏఈలో జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తాజా ఒప్పందం ప్రకారం.. వచ్చే ఏడాది భారత్‌లో జరిగే మహిళల ప్రపంచ కప్, 2026లో జరిగే టీ20 వరల్డ్‌కప్‌లోని భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికల్లో జరగనున్నాయి. 2008 ముంబై ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరగలేదు.



వచ్చే ఏడాది పాకిస్థాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను త్వరలో రిలీజ్ చేయనున్నట్లు ఐసీసీ వెల్లడించింది. 2017లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్ గెలుచుకున్నది. దాన్ని ఇప్పుడు ఆ దేశం డిఫెండ్ చేసుకోనున్నది. ఆ టోర్నీలో 8 దేశాలు ఆడనున్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్ ఉన్నాయి.

# అవమానం వల్లే వీడ్కోలు

**-శ్విన్ తండ్రి మాటలు వివాదాస్పదం**
**-దిద్దుబాటుకు దిగిన స్పిన్నర్**

**చెన్నై:** భారత దిగ్గజ స్పిన్నర్ అశ్విన్ అనూహ్య రిటైర్మెంట్‌పై వివాదం నెలకొన్నది. గబ్బా టెస్టు ముగిసిన వెంటనే తన సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలికిన అశ్విన్ క్లబ్ క్రికెట్‌లో కొనసాగుతానని ప్రకటించాడు. అయితే అవమానాల వలే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాల్సి వచ్చిందని అతని తండ్రి రవిచంద్రన్ పేర్కొన్నాడు. మీడియాతో మాట్లాడుతూ 'అశ్విన్..వీడ్కోలు పలుకుతున్న విషయం నాకు ఆఖరి నిమిషంలో తెలిసింది అతని రిటైర్మెంట్ వెనుక చాలా



కారణాలు ఉండే ఉంటాయి.అవమానాలు వల్లే అతను ఈ నిర్ణయానికి వచ్చి ఉండచ్చు. ఎవరైనా ఎన్ని రోజులు అవమానాలు ఎదుర్కొంటారు' అని అన్నాడు. ఇది ఆ నోటా..ఈ నోటా అన్నట్లు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారడంతో అశ్విన్ దిద్దుబాటు చర్యలకు దిగాడు. 'నా తండ్రికి మీడియాతో ఎలా మాట్లాడాలో తెలియదు. అతని మాటాలను మీరు సీరియస్‌గా తీసుకోకండి. తండ్రుల మాటాలను మీడియా పరిగణనలోకి తీసుకుంటుందని అసలు ఊహించలేదు. జరిగిన తప్పిదాన్ని మన్నించి అతన్ని ఒంటరిగా వదిలేయండి' అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చాడు. ఇదిలా ఉంటే గబ్బా టెస్టు ముగిసిన తర్వాత స్వదేశానికి బయల్దేరిన అశ్విన్..గురువారం ఉదయం చెన్నైకి చేరుకున్నాడు. ఇంటి దగ్గర భారీ సంఖ్యలో అభిమానులు అశ్విన్‌కు స్వాగతం పలికారు.

## స్పోర్ట్స్

# అమ్మాయిలు అదుర్స్

**మందన, రీచా, రాధా విజృంభణ**
**వెస్టిండీస్‌పై ఆఖరి టీ20లో ఘన విజయం**




టీ20ల్లో వేగవంతమైన(18 బంతుల్లో) అర్ధసెంచరీ చేసిన మూడో బ్యాటర్‌గా రీచా నిలిచింది. సోఫీ డివైన్, లిచ్‌ఫీల్డ్ ముందున్నారు.


ముంబై: వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత మహిళల జట్టు 2-1తో సొంతం చేసుకుంది. గురువారం జరిగిన మూడో టీ20లో టీమ్‌ఇండియా 60 పరుగుల తేడాతో విండీస్‌పై ఘన విజయం సాధించింది. 2019 తర్వాత సొంత ఇలాఖాలో టీమ్‌ఇండియాకు ఇదే తొలి టీ20 సిరీస్ కావడం విశేషం. తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్..నిర్ణీత 20 ఓవర్లలో 217/4 రికార్డు స్కోరు చేసింది. ఓపెనర్, కెప్టెన్ మందన(47 బంతుల్లో 77, 13ఫోర్లు, సిక్స్)కు తోడు రీచా ఘోష్(21 బంతుల్లో 54, 3ఫోర్లు, 5సిక్స్‌లు) రికార్డు అర్ధసెంచరీతో విజృంభించారు. మందన సూపర్‌ఫామ్‌తో మెరుగైన ఆరంభం అందించగా, రీచా ఆకాశమే హద్దుగా చెలరేగింది. హెన్రీ, డాటిన్, అలైన్, ఫ్లెచర్ ఒక్కో వికెట్ తీశారు. ఆ తర్వాత ఛేదనకు దిగిన విండీస్..20 ఓవర్లలో 157/9 స్కోరుకు పరిమితమైంది. రాధా యాదవ్ (4/29) ధాటికి హెన్రీ(43) మినహా ఎవరూ ఆకట్టుకోలేకపోయారు. రీచాకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', మందనకు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' దక్కింది. ఇరు జట్ల మధ్య వడోదరాలో ఈనెల 22 నుంచి వన్డే సిరీస్ మొదలుకానుంది.

**మందన, రీచా మెరుపులు:**

భారత బ్యాటర్లు మందన, రీచా ఘోష్ మెరుపులు మెరిపించారు. ఒక పరుగుకే ఓపెనర్ ఉమ్రా ఛెత్రీ(0) వికెట్ కోల్పోయిన భారత్‌ను మందన గాడిలో పడేసింది. సిరీస్‌లో సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ రోడ్రిగ్స్(39)తో కలిసి విండీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంది. తన ఇన్నింగ్స్‌లో 13ఫోర్లు, భారీ సిక్స్‌తో అలరించిన మందన..ఈ సిరీస్‌లో హ్యాట్రిక్ అర్ధసెంచరీని ఖాతాలో వేసుకుంది. రోడ్రిగ్స్ ఔట్‌తో రెండో వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. రాఘ్వి బిస్త్(31 నాటౌట్)తో ఇన్నింగ్స్ కొనసాగించిన మందన 77 పరుగుల వద్ద డాటిన్‌కు వికెట్ ఇచ్చుకుంది. బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందొచ్చిన రీచా..విండీస్‌కు చుక్కలు చూపెట్టింది. బంతి దొరికితే బౌండరీనే అన్న లక్ష్యంగా చెలరేగింది

# తెలంగాణ హైకోర్టులో నిరసనలు









SRI PONNAM ASHOK GOUD గారు
HIGH COURT ADVOCATE
CHAIRMAN : Legal,Human Rights and RTI Dept.,TPCC



SRI TARIGOPPULA MAHENDER
RANGA REDDY DISTRICT SPOKE PERSON



MOMIN ROSHAN ZAMEER
ADVOCATE
GENERAL SECRETARY : Legal,Human Rights and RTI Dept.,TPCC

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ:-

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారి వ్యాఖ్యలపై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అనుసంధానంతో జరిగిన నిరసన

టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గారి నాయకత్వంలో, లీగల్ సెల్ సభ్యులు మరియు న్యాయవాదులు 19 డిసెంబర్ 2024న తెలంగాణ హైకోర్టు, గేట్ నం: 4 వద్ద కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి గురించి చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు. ఈ నిరసన డాక్టర్ గారి గౌరవాన్ని కాపాడేందుకు మరియు సమర్థంగా వారి పరంపరను కొనసాగించేందుకు పిలుపునిచ్చింది.

ముఖ్యమైన పాల్గొనేవారు మోమిన్ రోషన్ జమీర్ సాహెబ్, ఈ. దేవ గారు, తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి కమలాకర్ గారు, ప్రభాకర్ గారు, రాపర్తి వెంకటేష్ గౌడ్ గారు, వేను గోపాల్ గౌడ్ గారు, మహేందర్ ప్రజాపతి గారు, బి. బిక్షపతి గౌడ్ గారు, కిషన్ రాజ్ చౌహాన్ గారు, జి. రాజేందర్ గారు, రాజ్‌కుమార్ గారు, ఐజాజ్ సాహెబ్, ఇనాయతులా సాహెబ్, హఫీజ్ రానా సాహెబ్, సత్యనారాయణ గారు, దశస్రీ శ్రీనివాస్ గారు, సాయికిరణ్ గారు, రామ్ బాలాజీ గారు, ఉమేష్ గారు, నిష్చిత గారు, శ్రీనివాస్ గారు, సత్యనారాయణ రెడ్డి గారు, ప్రమీల గారు, షారదా కటకం గారు, పద్మావతి గారు, సుధా రాణి గారు, మంజుల గారు, షీబా రాణి గారు మరియు ఇతర న్యాయవాదులు లీగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.



తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి
HIGH COURT ADVOCATE
CONVENOR
TELANGANA PRADESH CONGRESS COMMITTEE - LEGAL,HUMAN RIGHTS,RTI DEPT.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492